ప్రజాశక్తి
మంగళవారం 27 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఇంటర్, 'పది' పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- మార్చి 1 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు
- 18 నుంచి పదో తరగతి పరీక్షలు
- మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించం
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలో ఇంటర్మీడియట్, పదోతరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షలకు 44,733 మంది విద్యార్థులు హాజరతున్నారని, ఇందులో మొదటి సంవత్సరం 21,570 మంది. రెండవ సంవత్సరం 23,163 మంది ఉన్నారన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని ఐదు సమస్యాత్మక కేంద్రాలలో ప్రత్యేక నిఘాతో పాటు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరీక్షలకు 69 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 69 నంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 23 మంది కస్టోడియన్లను, 43 అడిషనల్ చీఫ్ ▶ 2లో

ఆ మూడు నియోజకవర్గాల్లో

# అభ్యర్థులపై ఉత్కంఠ..

- జనసేనకు కేటాయించే స్థానం తేలకే మిగతా చోట్ల సందిగ్ధం
- మార్కాపురంలో కొత్త అభ్యర్థిపై అధిష్టానం దృష్టి సారించినట్లు చర్చ
- గిద్దలూరు అభ్యర్థిపైనా ఎటూ తేల్చుకోలేకపోతున్న టిడిపి అధిష్టానం

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

తెలుగుదేశం పార్టీ భారీ జాబితా విడుదల చేసినా జిల్లాలో పశ్చిమప్రాంతానికి చెందిన మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. రెండో జాబితాలో వస్తాయని నేతలు చెబుతున్నారు. ఇక్కడ స్థానాల్లో అభ్యర్థులపై తెలుగుదేశం, జనసేన పార్టీలు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నాయి. అందుకే పెండింగ్‌లో ఉంచాయి. జిల్లాలో ఐదు స్థానాల్లో అభ్యర్థులను వెల్లడించారు. దర్శి, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాలకు మాత్రం ప్రకటించలేదు. రెండు పార్టీలూ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. ఈ మూడు స్థానాల్లో ఒకటి జనసేనకు ఇవ్వాల్సినందున ఏ స్థానం కేటాయిస్తారనే దానిపై తర్జనభర్జన కొనసాగుతోంది. జనసేనకు కేటాయించే స్థానం ఏదనేది తేలితే మిగతా రెండు చోట్లా తెలుగుదేశం అభ్యర్థులకు ఖాయమనే స్పష్టత వస్తోంది. అయితే జనసేనకు మొదటి నుంచీ దర్శి కేటాయించినట్లు ప్రచారం సాగింది. అక్కడ ఎన్‌ఆర్‌ఐ గరికపాటి వెంకట్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో పోటీకి అవసరమైన వ్యవహారాల్లో నిమగ్నమై ఉన్నారు. ఆయనే దర్శి నుంచి జనసేన తరపున పోటీ చేస్తారనే చర్చ సాగింది. అయితే అధిష్టానం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. అభ్యర్థిగా ఖరారు చేయలేదు. తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు ఈ స్థానంపై ఇంకా స్పష్టతకు రాలేదు. దీంతో వెంకట్ కూడా ఆచీతూచీ వెళుతున్నారు. ఏదో ఒక స్పష్టత వచ్చాకే వేగం పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. దర్శి స్థానాన్ని తన కుమారుడు కృష్ణచైతన్యకు కేటాయించాలని ▶ 2లో

కాకినాడ వద్ద

# ఘోర రోడ్డుప్రమాదం

ముగ్గురు జిల్లావాసులు దుర్మరణం ▶ 3లో

సంతనూతలపాడులో ట్రాక్టర్లతో ర్యాలీ

# గిట్టుబాటు ధర కల్పించే వరకు ఉద్యమం

▶ 8లో

# ఎలుకలు కొరుకుతున్నాయ్..

- సమస్యల వలయంలో 'ట్రిపుల్ ఐటి' విద్యార్థులు
- ఒకే గదిలో 29 మంది..
- మంచినీరు, మరుగుదొడ్ల సమస్యలు మరింత తీవ్రం
- సమస్యల పరిష్కారానికి రోడ్డెక్కిన విద్యార్థులు
- మద్దతు తెలియజేసిన ఎస్ఎఫ్ఐ, దామచర్ల

బైటాయించిన ట్రిపుల్ ఐటి విద్యార్థులు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

'ఒకే గదిలో 29 మందిని ఉంచు తున్నారు.. కిటికీలకు మెస్‌లు లేవు.. మమ్మల్ని ఎలుకలు కొరుకుతున్నాయి..' అని ఒంగోలు ట్రిపుల్ ఐటి విద్యార్థులు సోమవారం రోడ్డెక్కారు. ఒంగోలు ట్రిపుల్ ఐటి విద్యార్థులు సమస్యల వలయంలో చిక్కుకున్నారు. క్యాంపస్‌లో మౌలిక సదుపాయాలు లేక అల్లాడు తున్నారు. సమస్యల పరిష్కారం కోసం క్యాంపస్ గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. విద్యార్థుల ఆందోళనకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మద్దతు పలికారు.

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న దామచర్ల, ఎస్ఎఫ్ఐ వినోద్

ఒంగోలు రావ్ అండ్ నాయుడు కళాశాల ప్రాంగణంలో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్‌జికెటియు)లో ఒంగోలు ట్రిపుల్ ఐటి నిర్వహిస్తున్నారు. ప్రకాశం జిల్లాకు కేటాయించిన ట్రిపుల్ ఐటి ప్రారంభం నుండి సకల సమస్యలు ఎదుర్కొంటోంది. ఆరు సంవత్సరాల ట్రిపుల్ ఐటి చదువు పూర్తి కావాలంటే విద్యార్థులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకోవాల్సిందే.. ముఖ్యంగా కళాశాల ప్రాంగణంలో మౌలిక వసతులు కరువయ్యాయి. తాగునీటికి, మరుగుదొడ్లకు విద్యార్థులు పడుతున్న ▶ 3లో

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

పోలింగ్ ప్రక్రియపై

# పూర్తి అవగాహనతో ఉండాలి

అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండి.. సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, నోడల్ అధికారులకు, ఎఫ్ఎస్టీ, విఎస్టీ, వివిటి సిబ్బందికి జరిగిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుగానే అవగాహన చేసుకొని పొరపాట్లు జరగకుండా చూడటమే ఎన్నికల పోలింగ్ విధులలో అతి ప్రధానమైన బాధ్యతగా భావించాలన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని సరైన అవగాహన కలిగి ఉంటే క్రింది స్థాయి ప్రొసీడింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని అన్నారు. ఎన్నికల విధులు ▶ 3లో

# అభ్యర్థులపై ఉత్కంఠ..

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ నేత బాచిన చెంచుగరటయ్య పార్టీ నేతలను కోరుతున్నారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌పైనా ఒత్తిడి పెంచారు. ఆయన ఏమీ చెప్పలేక వ్యూహాత్మకంగానే వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు తీసుకునే నిర్ణయం కదా? అంటూ సీనియర్ నేత గరటయ్యకు చెబుతున్నారు. చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అంటున్నారు. అయితే దర్శి టిక్కెట్టు విషయంలో గొట్టిపాటి పాత్ర కీలకంగా ఉందనే చర్చ పార్టీలో జరుగుతోంది. మరో వైపు ఇక్కడ మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేరు కూడా పార్టీలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. తెలుగుదేశం నేతలు కూడా శిద్దా రాఘవరావు వస్తే గట్టి అభ్యర్థిగా పోటీలో ఉంటారనే చర్చ సాగుతోంది. జనసేనకు కేటాయించకపోతే శిద్దా రాఘవరావు లేదా కృష్ణచైతన్యలలో ఒకరు అభ్యర్థిగా అవుతారనే ప్రచారం సాగుతోంది. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాత్రం ప్రస్తుతం వైసిపిలో ఉన్నందున ఆయన ఎక్కడా బయటపడటం లేదు. నియోజకవర్గం నుంచి ఆయన సన్నిహితులు కూడా ఫోన్లు చేసి దర్శికి రావాలని కోరుతున్నారు. ఏదేమైనా దర్శిలో టిడిపి, జనసేనల్లో ఏ పార్టీ నుంచి ఎవరు అభ్యర్థి అనేది సందిగ్ధంగా మారింది. మరోవైపు ఇక్కడ వైసిపి నుంచి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ప్రకటించారు. ఈయన ప్రచారం కొనసాగిస్తున్నారు. అభ్యర్థి తేలనందున తెలుగుదేశం, జనసేన కూటమి తరపున కొంత నిర్లిప్తత కొనసాగుతోంది. మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఆయనే అభ్యర్థి అనే ప్రచారం నిన్నటివరకూ సాగింది. అయితే ఆర్థిక అంశాల్లో బలహీనతలు ముందుకు వచ్చాయి. ఇక్కడ మరొకరిని పోటీలో దించేందుకు తెలుగుదేశం అధిష్టానం పావులు కదుపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఎంపీ మాగుంట కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారనే చర్చ సాగుతోంది. అయితే ఆయన ఎంపీగా బరిలో ఉండాలనే ఆలోచనలో ఉన్నారు. ఇక్కడ అన్ని కోణాల్లో వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబును ఢీకొట్టే అభ్యర్థి కోసం అన్వేషణ సాగుతోందని సమాచారం. ఎవరూ లేని పక్షంలో నారాయణరెడ్డినే అభ్యర్థిగా ఖరారు చేసే అవకాశాలున్నాయి. గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి వ్యవహారం కూడా సందిగ్ధంగానే మారింది. ఇక్కడ సీటు కేటాయించాలని జనసేన కోరుతుంది. దీనిపైనా స్పష్టతకు రావాల్సి ఉంది. దర్శి జనసేనకు కేటాయిస్తే గిద్దలూరు అనివార్యంగా అశోక్‌రెడ్డికి కేటాయించినట్లేనంటున్నారు. గిద్దలూరు అభ్యర్థి ఎవరన్నది కూడా జనసేనకు కేటాయించే స్థానంతో ముడిపడింది. తెలుగుదేశం ఇన్‌ఛార్జిగా ఉన్న అశోక్‌రెడ్డి గెలుపుకోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. నిత్యం వైసిపి నుంచి కార్యకర్తలను టిడిపిలోకి చేర్చుకునే కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. అనేక గ్రామాల నుంచి పెద్దఎత్తున వైసిపి నుంచి కీలక నేతలు, కార్యకర్తలను తెలుగుదేశం వైపు తేగలిగారు. ఆ కార్యక్రమం నిరంతరం సాగుతోంది. ఆయన తెలుగుదేశం అధిష్టానంపై గట్టిగా ఆశలు పెట్టుకున్నారు. జిల్లా నేతలతోనూ ఇదే విషయంపై చర్చిస్తున్నారు. తనకు ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా నేతలను కూడా కోరుతున్నారు. అయితే పార్టీల అధిష్టానాలు త్వరగా స్పష్టతకు వస్తేగానీ ఈ పీటముడులు వీడే పరిస్థితి లేదు. ఈ మూడు స్థానాల్లో అభ్యర్థులపై ఉత్కంఠ కొనసాగుతోంది. దర్శి నియోజకవర్గాన్ని ఆశించే నేతల సంఖ్య ఎక్కువగా ఉంది. మార్కాపురంలో తెలుగుదేశం నుంచి స్థానికంగా ఉన్న నేతలెవరూ ఆశించినట్లు కనిపించడం లేదు. కందుల నారాయణరెడ్డి ఒక్కరే ఉన్నారు. ఏదేమైనా ఈ మూడు నియోజవర్గాల్లో అభ్యర్థుల భవితవ్యం ఏమిటనేది జనసేనకు కేటాయించే స్థానంతోనే ముడిపడి ఉంది.

### ఇంటర్, పది పరీక్షలకు
# పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

సూపరింటెండెంట్లను నియమించామన్నారు. 3 పిట్టింగ్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**18 నుంచి పదో తరగతి పరీక్షలు**

పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి మార్చి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. ఈ పరీక్షలకు 29,449 నుంది హాజరవుతారని, ఇందులో రెగ్యులర్ పరీక్షలకు 14,800 మంది బాలురు, 14,649 మంది బాలికలు హాజరవుతున్నట్లు వివరించారు. సప్లిమెంటరీ పరీక్షలకు 798 మంది బాలురు, 681 మంది బాలికలు హాజరవుతున్నారన్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలోని 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. జిల్లాలో 6 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామని, ఈ కేంద్రాలలో సిసి కెమెరాలను కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్లూ టూత్, ఇతర పరికరాలను అనుమతించమని, విద్యార్థులు వీటిని తీసుకురాకుండా తల్లిదండ్రులు చూడాలని కలెక్టర్ సూచించారు.

**ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు**

ఓపెన్ స్కూల్ పరీక్షలు మార్చి 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలకు 1,660 మంది. ఇంటర్మీడియట్ పరీక్షలకు 5,258 మంది హాజరవుతారన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు 25 కేంద్రాలను, పదవ తరగతికి 9 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**నేటి టెట్ పరీక్షలు**

జిల్లాలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్( టెట్) పరీక్షలు ఈనెల 27 నుంచి నిర్వస్తున్నట్లు కలెక్టర్ తదెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణ కోపం జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఒంగోలులో 4, మార్కాపురంలో 1 కేంద్రం ఉన్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పరీక్షా కేంద్రాలలో కల్పిస్తున్నామని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, పాఠశాలల యాజమాన్యాలు ఈ విధంగా ప్రేరేపించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్ఐఒ ఏ.సైమన్ విక్టర్. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఐ.శ్రీనివాసరావు, డిఇఒ డి.సుభద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **MAHAMED ABDULLA BAIG, (Old Name)** S/o.Moghal Jilani, Occupation: Self Employed, Residence of 37-1-160(123), Islampet, 2nd Lane, Near Makka Majid, Ongole, Prakasam Dt., Andhra Pradesh. I have changed my name to **MAHAMED ABDULLA BAIG** to **MAHAMMAD ABDULLA BAIG (New name),** S/o. Moghal Jilani. Here after my name is known as **MAHAMMAD ABDULLA BAIG** as per affidavit dated **26/02/2024** before Public Notary, Ongole.

**CHANGE OF NAME**

I, **MAHAMED MUNTAZ BEGUM (Old Name),** W/o. Moghal Jilani, Occupation: Home Maker, Residence of 37-1-160(122), 2nd Lane, Islampet, Ongole, Prakasam Dt., Andhra Pradesh. I have changed my name from **MAHAMED MUNTAZ BEGUM** to **MOGHAL MUNTAJ BEGUM (New name),** W/o. Moghal Jilani. Here after my name is known as **MOGHAL MUNTAJ BEGUM** as per affidavit dated **26/02/2024** before Public Notary, Ongole.

**CHANGE OF NAME**

I, **MAHAMED JILANI BAIG (Old Name),** S/o. Moghal Mahaboob Beg, Occupation: Govt. Rtd. Employee, Residence of 37-1-160(123), Islampet, 2nd Lane, Ongole, Prakasam Dt., Andhra Pradesh. I have changed my name to **MAHAMED JILANI BAIG** to **MOGHAL JILANI (New name),** S/o. Moghal Mahaboob Beg. Here after my name is known as **MOGHAL JILANI** as per affidavit dated **26/02/2024** before Public Notary, Ongole.

**CHANGE OF NAME & DOB**

I, **K PITCHAMMA** is legally Mother of No: **16122396M**, Rank: **NK**, Name: **KUPPALA RAMANA REDDY,** Unit: 2 ENGR REGT C/O 56APO, resident of Nagireddy Palli Village, Daddawada Post, Komarole Thesil & Mandal, Prakasam District - 523356, Andhra Pradesh. have changed my Name from **K PITCHAMMA** to **KUPPALA PITCHAMMA** and Date of Birth from **20-02-1955 to 01-01-1951** As per affidavit dated 22-02-2024 before public Notary,Giddalur.

**CHANGE OF NAME**

I, **TATA PRASADA RAO S/o. TATA VENKATA SWAMI(Old Name)** Resident of 23-1-341,Gandhi Road,Ongole, Prakasam District, Andhra Pradesh. I have changed my Name from **TATA PRASADA RAO to THATHA PRASADA RAO S/o.THATHA VENKATA SWAMI(New Name)** Hence forth i will be know as **THATHA PRASADA RAO s/o.THATHA VENKATA SWAMI** will be applicable for all purpose

**CHANGE OF SURNAME**

I, **ASHODI YALAMANDA REDDY** (Old name) S/o **ASODI VENKATA REDDY** R/o D.No.39-8-19-58, Gopal Nagar, Ist Line, ONGOLE, Prakasam District -523001, have changed my surname to **ASODI YALAMANDA REDDY** (New Name) S/o **ASODI VENKATA REDDY** Hence forth I will be known as **ASODI YALAMANDA REDDY** will be applicable for all purposes.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,**
**Arbitration Claim Petition No.12/2023**

**M/s. Shri Ram Chits (P) Limited,** Ongole-II Branch ... Disputant

Vs

**KONJETI SANKAR** ... Opponents and others

2nd Opponent: **Vangara Mahesh,** S/o. **Srihari Subba Rao,** Aged about 35 years, Hindu, R/o D.No: 16-47A, Chinnapandiri Saibaba Temple, Gavinivari Palem, Ipurupalem, Chirala Colony, Praksasam Dist. 523166.

3rd Opponent : **V C Venkata Kishore,** S/o. **Srihari Subba Rao,** Aged about 38 years, Hindu, R/o. D.No:- 16-47A, Chinnapandiri Saibaba Temple, Gavinivari Palem, Ipurupalem, Chirala Colony, Praksasam Dist. 523166.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.5,29,574/- (Rupees Five lakh twenty nnine thousand fivehundred and seventy four only)** against you, you are hereby Summoned/Noticetoappearinthis Tribunal (Deputy Registrar of Chits) inperson onthe05/03/2024at O/o Deputy Registrar Of Chits, Ongole,10.30 A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

**DEPUTY REGISTRAR OF CHITS,**
ONGOLE, PRAKASAM DIST.

**మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...**
**HM OP 154/22**

దోగిపర్తి సురేఖ .... పిటిషనర్
మరియు
దోగిపర్తి పేరిశెట్టి ....రెస్పాండెంట్

To,
దోగిపర్తి పేరిశెట్టి S/o పోలయ్య, వెల్లంపల్లి గ్రామం, త్రిపురాంతకం మండలం.

సదరు పై నెం. పిటిషన్ లో పిటిషనర్, మీ పైన విడాకులు ఇప్పించమని పిటిషన్ దాఖలు చేయగా మీరు నోటీసులు తీసుకోనందున చివరిసారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ది. 11-03-2024 న ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీరు తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 11-03-2024 ఇట్లు
**S.G.S.P NAGESWARARAO,**
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

**మహారాజశ్రీ, ఒంగోలు, మూడవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో**
**M.C No.29/2021**

మాచవరం పవిత్ర @ మంచికలపాటి పవిత్ర మరియు వగైరాలు ....పిటీషనర్స్
వర్సెస్
మంచికలపాటి వెంకటనరేష్ ... రెస్పాండెంట్

***To***
మంచికలపాటి వెంకటనరేష్
తండ్రి వెంకట రమణయ్య చెరువుకొమ్ముపాలెం గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పైన ఉదహరించిన పిటిషన్‌లో గౌరవకోర్టు వారు పలుమార్లు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున గౌరవ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కావున తేదీ:04-03-2024న ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పై తెలిపిన కోర్టు ముందు హాజరుపడి మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
**వాయిదా తేదీ 04.03.2024**
**ఉదయం గం.10:30 ని.లకు** ఇట్లు
**చీరాల మురళి**
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : **95506 49899**

**<u>పబ్లిక్ నోటీసు</u>**

**IN THE COURT OF CIVIL JUDGE (SENIOR DIVISION) AT: BAPATLA.**

**I.P. No :22/2023**

Between:
Kosanam Siva Prasada Rao, S/o Vithaleswara Rao, Proprietor of Lakshmi Chandrika Handlooms, D. No: 1-0, Main Road, Oppoisite Cemema Hall, Pittalavanipalem Village & Mandal, Bapatia District, Pin Code: 522329 .....Ptitioner

and

1. Kanumuri Samba Murthy Raju, S/o Subba Raju, R/o D. No: 1-0, Main Road, Oppolsite Cemema Hall, Pittalavanipalem Village & Mandal, Bapatla District,
2. Gokaraju Hymavathi, W/o Madana Mohana Raju, R/o Back side of Sai Baba Temple, Near Gandhi Public School, Pittalavanipalern Village & Mandal, Bapatla District,
3. Manthena Rama, W/o Narasimha M urthy Raju, R/o Madhurima Pickles, Pittalavanipalem Village & Mandal, Bapatla District,
4. Manthena Giri Chandana, W/o Srinivasa Raju, R/o Post office Back side Street, Pittalavanipalem Village & Mandal, Bapatla District,
5. Uppalapati Vijaya Lakshmi, W/o Lakshmipathi Raju, R/o MRO Office Back Side, Pittalavanipalem Village & Mandal, Bapatla District,
6. Vegesna Satyannarayana Raju, S/o Venkata Rama Raju, R/o Nizampatnam Raod, Pittalavanipalem Village & Mandal, Bapatia District,
7. Vegesna Parvathi, W/o Narasa Raju, Hindu, R/o Pittalavanipalem Village & Mandal, Bapatla District,
8. Penumetsha Sujatha, W/o not known, R/o Opposite Cooperative Society opposite Road, Pittalavanipalem Village & Mandal, Bapatia District,
9. Kanumuri Phaneendra Varma, S/o Not known, R/o Oppoisite Cemema Hall, Pittalavanipalem Village & Mandal, Bapatla District,
10. Godavarthi Satyavathi, W/o Gopala Krishnam Raju, R/o Manthenavaripalem village, Pittalavanipalem Mandal, Bapatla District,
11. Manthena Srilakshmi, C/o Manthena Hari Kumari, R/o Near Govt School, Manthenavaripalem village, Pittalavanipalem Mandal, Bapatla District.
12. Karri Madhu Current Madhu, S/o not known, R/o Gowdapalem, Pittalavanipalem Village & Mandal, Bapatla District.
13. Evuri Prasad, C/o Indian Gas Company, C/o Indian Gas Company, opposite Bas Stop, Pittalavanipalem Village & Mandal, Bapatla District.
14. Balagani Vijayalakshmi, W/o Siva Kesavulu, R/o Gowdapalem, Pittalavanipalem Village & Mandal, Bapatla District.
15. Veeranki Tiruapthi Rao, S/o not known, R/c Gudavalli village, Cherukupalli Mandal, Bapatla District.
16. Lukka Madhava Rao, S/o not Known, R/o Mangalapalem, Nizampatnam village and Mandal, Bapatla District
17. Arikatla Venkata Reddy, S/o not known, R/o Komali village, PittalavanipalemMandal, Bapatla District.
18. Donthuluri Murali Krishna, R/o Pittalavanipalem Village & Mandal, Bapatla District,
19. Bala Rama Krishna Reddy, S/o not known, R/o Kunchelavaripalem village, Cherukupalli Mandal, Guntur District.
20. Tummala Madhavi Latha, W/o Umamaheswara Rao, R/o Kavuru village, Cherukupalli Mandal, Bapatla District.
21. Saranam Suryavathi, W/o Rajendra Prasad, R/o Amruthaluru village and Mandal, Bapatla Dist.
22. Nagalla Sai Lakshmi, W/o Gopinadh, R/o Near Kavuramma Temple, Kavuru village, Cherukupalli Mandal, Bapatla District.
23. Dasi Aruna, C/o Dasi Issac, R/o Harijanawada, Pittalavanipalem Village &Mandal, Bapatla District.
24. Nunna Sambasiva Rao, S/o not known, R/o Pittalavanipalem Village & Mandal, Bapatla District.
25. Guduri Nalini, W/o Ramesh, R/o Ganapavaram village, Karlapalem Mandal, Bapatla District.
26. Alluri Prasada Raju, S/o not known, R/o Near Govt School, Manthenavaripalem village, Pittalavanipalem Mandal, Bapatla District.
27. Kothamasu Srinivasa Rao, C/o Nalam Bala Koteswara Rao, R/o Pittalavanipalem Village & Mandal, Bapatla District.
28. Thanguturi Selections, Rep by its Proprietor Thanguturi Praveen, Gandhi Market, Chirala, Bapatla District .....Respondents.

పై నెంబరు ఐ.పి లో పీటీషనరు తన వ్యాపారంలో నష్టపోయి తన ఆస్తులకన్నా పైన తెలిపిన రెస్పాం డెంట్లకు చెల్లించ వలసినఅప్పులు ఎక్కువ ఉన్నందున పై కోర్టు లో పై నెంబర్ ఐ.పి దాఖలు చేసుకొనినారు. శ్రీ కోర్టు వారు సదరు ఐ.పి .ని ది: 28-2-2024న పబ్లికేషన్ నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు. కావున పై నెంబరు ఐ.పీ లో పిటిషనరు ఇంకా ఎవరి కైనను బాకీలు ఉన్నచో వారు ది: 28-2-2024 ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరై మీకు రావలసిన బాకీలు గురించి తగిన ఆధారాలతో కోర్టు వారికి మనవి చేసుకోవలసినదిగా ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

**వాయిదా తేదీ : 28-2-2024.**

ఇట్లు: **కొసనం శ్రీనివాసరావు,** ఎం.కాం, బి.ఎల్
**పిటిషనర్ తరుపు న్యాయవాది, మంగళగిరి.**

## ఆలయంలో దద్దాల పూజలు

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

పూజలు చేస్తున్న దద్దాల

వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామంలో వెలసిన కోదండ రామస్వామి దేవాలయం 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆయనకు ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో సంక్షేమ పరిపాలన కొనసాగాలని, తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోదండ రామస్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, వెలిగండ్ల మాజీ జడ్‌పిటిసి తిరుపతిరెడ్డి, మోటుపల్లి ఎంపీటీసీ వెంకట గురవయ్య, నాయకులు ముక్కు కృష్ణారెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, పల్లె నరేంద్ర, గుంటక శ్రీకాంత్‌రెడ్డి, వెన్న శ్రీనివాసులురెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, గుంటక కొండారెడ్డి, గాలి వెంకటేశ్వరరెడ్డి, గుంటక నారాయణరెడ్డి, ముక్కు నరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెన్న శేఖర్‌రెడ్డి, పొదిలి గురజాల, వెలిగండ్ల మండల నాయకులు నాగూర్‌యాదవ్, దేవసహాయం, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# కాకినాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### టైర్ మారుస్తున్న డ్రైవర్లపై దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు ● ముగ్గురు జిల్లావాసులు దుర్మరణం

**ప్రజాశక్తి-మార్టూరు రూరల్**

కాకినాడ సమీపంలోని ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టైర్ పంచర్ కావడంతో స్టెఫీన్ టైర్ మారుస్తున్న బాపట్ల జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులపై రాజమండ్రి డిపో సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు దూసుకుపోయింది. ఈ ఘటనలో ఇద్దరు లారీ డ్రైవర్లు, క్లీనర్, మరొక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అత్యంత విషాదం నింపిన ఈ ఘటనపై ప్రత్తిపాడు ఎసిఐ మోపిదేవి పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బల్లికురవ మండలం నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన దాసరి ప్రసాద్(49), దాసరి కిషోర్(37)లు ఒరిస్సాలో బాడుగ నిమిత్తం తమకు చెందిన రెండు లారీలలో క్లీనర్ నాగయ్య(25)తో వెళ్లి తిరిగి మరొక లోడుతో బాపట్లకు వస్తున్నారు. ఈ క్రమంలో వీరివురు ప్రయాణిస్తున్న లారీలలో ఒక లారీ వైజాగ్ టూ రాజమండ్రి 16వ నంబర్ జాతీయ రహదారిపై టైర్ పంచర్ కావడంతో రెండు లారీలను ప్రత్తిపాడు సమీపంలోని పాదాలమ్మ గుడి వద్ద రోడ్డు పక్కన నిలిపి ఉంచి పంచర్ అయిన టైర్ ను మార్చడానికి అక్కడే గుడి వద్ద ఉన్న రాజు అనే మరొక వ్యక్తి సాయం తీసుకొని టైర్ మారుస్తున్నారు. అదే సమయంలో రాజమండ్రి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేకువజామున రోడ్డుపై ఉన్న నలుగురు వ్యక్తులను గుర్తించక వారిపై గుండా దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్లు ప్రసాద్, కిషోర్, క్లీనర్ నాగయ్య, స్థానిక వ్యక్తి రాజు అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన బస్సు ఘటన స్థలం నుంచి ఆగకుండా వెళ్లిపోవడాన్ని గుర్తించిన స్థానికులు తమ

ప్రమాద ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రత్తిపాడు ఎస్ఐ పవన్ కుమార్‌కు సమాచారం ఇచ్చి బస్సును తమ బైక్‌లపై వెంబడించారు. ప్రమాద వార్తతెలుసుకున్న ఎస్ఐ వెంటనే రాజమండ్రి పోలీసులకు సమాచారం అందించడంతో బస్సును రాజమండ్రి సమీపంలో పోలీసులు నిలిపివేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు సమాచారాన్ని నక్కబొక్కలపాడు గ్రామంలోని మృతుల బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాలకు ప్రత్తిపాడు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

**విషాదంలో నక్కబొక్కలపాడు ఎస్‌సి కాలనీ**

బల్లికురవ మండలం రామాంజనేయపురం గ్రామానికి చెందిన సోదరులు దాసరి ప్రసాద్, కిషోర్‌లు గత కొద్ది సంవత్సరాలుగా నక్కబొక్కలపాడు గ్రామానికి చేరుకొని ఇక్కడే నివాసం ఉంటూ లారీలను బాడుగలకు తిప్పుతున్నారు. స్థానిక ఎస్‌సి కాలానికి చెందిన నాగయ్య వీరి వాహనాలకు క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. రోడ్డు ప్రమాదంలో కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందడంతో ఎస్‌సి కాలనీలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాద వార్త తెలియగానే బంధువులు ప్రత్తిపాడుకు తరలివెళ్లారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

నాయబ్ రసూల్ (ఫైల్)

**ప్రజాశక్తి-సిఎస్ పురం**

మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ (30) గుండెపోటుతో మరణించాడు. సోమవారం ఉదయం కూలీలను తీసుకొని తన ఆటోలో మండలంలోని పేదగోగులపల్లి గ్రామానికి వెళ్లాడు. కూలీలను పని ప్రదేశంలో వదిలి ఆటో దగ్గరకు వచ్చే క్రమంలో హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో అక్కడే కుప్పకూలాడు. సమీపంలో ఉన్న కూలీలు వైద్యశాలకు తీసుకెళ్లేలోపు మరణించినట్లు మృతుడి బంధువులు తెలిపారు. మృతుడు నాయబ్‌రసూల్‌కు భార్య, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. ఇద్దరు పిల్లలు కూడా ఐదు సంవత్సరాలలోపు వారు. అతి చిన్న వయస్సులోనే కుటుంబ యజమాని చనిపోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదన చూపరులను కంటతడి పెట్టిస్తోంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

**ప్రజాశక్తి-కొమరోలు**

గిద్దలూరు రాచర్ల మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొమరోలు గ్రామ పంచాయతీలోని తాటిరెడ్డిపల్లి నివాసులైన సిపి రోశయ్య, సిపి రామయ్యలను కొమరోలు మండల సేవాదళ్ కన్వీనర్ డాక్టర్ దివాన్ బాషా, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి జి విలిజిబెత్ రాణి, తిరుమల సోమవారం పరామర్శించారు. ఈ ముగ్గురూ కలిసి తాటిరెడ్డిపల్లికి పోయి క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ విషయంపై మండల నాయకులతో మాట్లాడి గిద్దలూరు ఇన్‌ఛార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ద్వారా వీరికి సీఎం సహాయ నిధి నుంచి సహాయమందేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి: ఇఓఆర్‌డి

**ప్రజాశక్తి-పొదిలి**

ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పొదిలి మండల ఈఓఆర్‌డి కృష్ణ అన్నారు. నైస్ బర్డ్ సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్ టెక్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, బడి మధ్యలో మానివేసినవారు ఈ శిక్షణ ద్వారా ప్రత్యేక నైపుణ్యతను సాధించి ఉపాధి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు జి సుమలత, ఆర్ఎస్ అకాడమీ డైరెక్టర్ ఎస్ నరసింహారావు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన జగన్

**ప్రజాశక్తి-పొదిలి:** రాష్ట్రంలో యువతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా ఆరోపించారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అమ్మఒడి పథకం అంతా మోసం అని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా యువతను ఈ ముఖ్యమంత్రి పెడదారి పట్టిస్తున్నారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌లో ప్రతి సంవత్సరం లక్షల ఉద్యోగాల ప్రకటన చేస్తానని యువతకు హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా, లిక్కర్ మాఫియా వంటి వాటికీ ప్రోత్సాహం ఎక్కువగా ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మిషన్లు పంపిణీ

**ప్రజాశక్తి-దర్శి**

లయన్స్‌క్లబ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.12 వేలు విలువైన ఐదు బీపీ మిషన్లు, క్లబ్ చార్టర్డ్ మిషన్‌లను అధ్యక్షులు తమ్మవరపు ఫణి, సెక్రటరీ పి సత్యనారాయణగుప్తా, ట్రెజరర్ అశోక్‌ల చేతుల మీదుగా అందించారు. డాక్టర్ ఆంజనేయులు ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, క్లబ్ నాయకులు ఆంజనేయులు, కృష్ణారెడ్డి, నరసారెడ్డి, వైద్యులు సుమన్, గీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే వైసీపీ లక్ష్యం: బూచేపల్లి

**ప్రజాశక్తి-దర్శి**

గ్రామాల్లో అన్ని అభివృద్ధి చేయడమే వైసీపీ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం తాళ్లూరు వెలుగువారిపాలెంలో మన ఊరికి మన శివన్న కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ ముచ్చుమారి కోటేశ్వరమ్మ, బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. అదే విధంగా చైతన్యరథంపై బూచేపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందాయని, లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ ఓట్లు వేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డితో పాటు నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎలుకలు కొరుకుతున్నాయ్..

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బందులు వర్ణనాతీతం. మూడు సంవత్సరాలు సంతనూతలపాడు వద్ద ఉన్న ఎస్ఎస్ఎన్ కళాశాలలో, రెండు సంవత్సరాలు కడప జిల్లా ఇడుపులపాయలో, ఒక సంవత్సరం రావ్, నాయుడు కాలేజీలో ఇలా మూడు చోట్ల చదువుకుని పూర్తి చేయాల్సి వస్తోంది.

**అద్దె భవనంలో తరగతులు**

అద్దె భవనాల కారణంగా ప్రతి క్యాంపస్‌లో నిత్యం సమస్యలు తలెత్తుతున్నాయి. శాశ్వత భవనాల కోసం స్థలం కేటాయించడం నేటికీ పూర్తి కాలేదు. ఉన్నత విద్యాశాఖాధికారులు రకరకాల సాకులతో నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రకాశం జిల్లాతో పాటుగా కేటాయించిన శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి పూర్తయి తరగతులు ప్రారంభిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో మాత్రం స్థలం కేటాయించే ప్రక్రియలోనే ఆగిపోయింది. పాలకుల నిర్లక్ష్యానికి క్యాంపస్ అధికారుల నిర్లక్ష్యం తోడవడంతో మరింత సమస్యలలో ట్రిపుల్ ఐటి విద్యార్థులు కూరుకుపోయారు.

**క్యాంపస్ గేటు వద్ద విద్యార్థుల ధర్నా**

ట్రిపుల్ ఐటిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు రావ్, నాయుడు కళాశాల క్యాంపస్ గేటు వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ భోజనం సక్రమంగా ఉండటం లేదని, చివరి విద్యార్థికి భోజనం సరిపోవడం లేదన్నారు. మంచినీరు, మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరత ఉందని, సక్రమంగా తరగతులు జరగటం లేదన్నారు. అసౌకర్యాలు, ఇబ్బందులు మధ్య తాము చదువులు కొనసాగించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**కలెక్టర్ చొరవ చూపాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్**

ట్రిపుల్ ఐటిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దినేష్ కుమార్ చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఎస్ఎఫ్ఐ తరపున మద్దతు తెలియజేశారు.

కలెక్టర్ క్యాంపస్‌లో పర్యటించి విద్యార్థులతో మాట్లాడారు. శాశ్వత భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి**

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు**

ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికార యంత్రాంగం పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగటానికి మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి ట్రిపుల్ ఐటిలో సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే భవిష్యత్తులో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 'ఈఈ' తీరుపై ఉద్యోగుల ఆగ్రహం

**ప్రజాశక్తి-మార్కాపురం**

ఆందోళన చేస్తున్నవిద్యుత్ ఉద్యోగులు

మార్కాపురం విద్యుత్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావు వ్యవహారశైలిపై ఉద్యోగులు ఆగ్రహానికి గుర య్యారు. కొందరిపై ప్రేమతో... మరికొందరిపై వివక్షతో ఇఇ వ్యవహరించడం ఏ మాత్రం సరికాదని వైఎస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ పేర్కొంది. ఇఇ పద్ధతి మార్చుకోని పక్షంలో మాస్ లీవ్‌లో వెళ్లేందుకు కూడా వెనుకాడబోమని ఆ యూనియన్ ప్రతినిధులు హెచ్చరించారు. ఇఇ నాగేశ్వరరావు వ్యవహారం కొందరికి ఇబ్బందిగా ఉండటంతో స్థానిక విద్యుత్ ఇఇ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ యూనియన్ పరిధిలోని ఉద్యోగులు సోమ వారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అధ్యక్షులు కెవి రమణారెడ్డి, కార్యదర్శి ఎం రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి చంద్రశేఖరరెడ్డి తదితరు లు మాట్లాడారు. ఇఇ ఇష్టారీతిన పోస్టులు ఇవ్వడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ విద్యుత్ యూనియన్ నోటీసును పది రోజులు క్రితం అందించింది. కార్యక్రమంలో డివిజన్‌లోని అన్ని మండలాల నుంచి వైఎస్ఆర్ విద్యుత్ ఎంప్లా యీస్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-మార్కాపురం:** మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్కీమ్ కింద చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానం ద్వారా సోమవారం ప్రారంభించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి పనుల కోసం రూ.11.60 కోట్లు వెచ్చించారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేశారు. రైల్వే శాఖ సీనియర్ సివి డిఓఎం దినేష్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరింటెండెంట్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి అవగాహనతో ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

మాస్టర్స్ ట్రైనర్స్ కలెక్టరేట్ తహశీల్దార్ సీతారామయ్య, జిల్లా ఆడిట్ అధికారి హరికృష్ణ, సీఐ మురళీకష్ణ, బాపట్ల తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌లతో శిక్షణ ఇప్పించారు.

ఎన్నికల కమిషన్ అందించిన ఆర్ఓ హ్యాండ్ బుక్కును తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి.. పోలింగ్ పక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. ఇఆర్ఓలు అందరూ వాటికి సంబంధించిన నియోజకవర్గ పరిధిలో రూట్లు ఒక్కసారి పరిశీలించుకోవాలని సూచించారు. ఎఇఆర్ఓలు ప్రతి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు వాటికి సంబంధించిన రూట్లలో పోలింగ్ కేంద్రాలలో గల సౌకర్యాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకొని సజావుగా ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రత్యేక దష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అడిషనల్ ఎస్పీ మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ రవీందర్, రేపల్లె ఆర్డీవో షారోన్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులతో యడం లక్ష్మీదీప్

## బాలాజీకి మద్దతు తెలపాలి..

**ప్రజాశక్తి - యద్దనపూడి**

మండలంలోని యద్దనపూడి, తనుబొద్దివారపాలెం, పోలూరు, మున్నంగివారపాలెం గ్రామాల్లో వైసిపి ఇంచార్జి యడం బాలాజీ తమ్ముడు యడం లక్ష్మి దీపక్ సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని వైసిపి నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తన సోదరుడు బాలాజీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరారెడ్డి, నాయకులు బసివి రెడ్డి, శ్రీను, వెంకట్రావు ఉన్నారు.

సభలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జి యడం బాలాజీ

## దేశానికే ఆదర్శంగా వాలంటీర్ వ్యవస్థ

**ప్రజాశక్తి - కారంచేడు**

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని వైసిపి ఇన్చార్జి యడం బాలాజీ అన్నారు. స్థానిక రామానాయుడు కళ్యాణ మండపంలో ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు అధ్యక్షతన జరిగిన వాలంటీర్లకు వందనం సభలో ఆయన మాట్లాడారు. వాలంటీర్ల సేవలకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు సోమవారం అందజేశారు. జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయదని అన్నారు. వివక్ష, అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని కోరారు. వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు, వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. జగన్ పాలనలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు, అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ, చేయూత, రైతు బరోసా తదితర పథకాలును ప్రవేశపెట్టి నేరుగా ప్రజల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని అన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యార్లగడ్డ రజిని శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్, సర్పంచుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్ ఠాగూర్, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## చీమకుర్తి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-చీమకుర్తి**

విశ్వం ఎడ్యుటెక్ స్కూలు ల్యాబ్స్ వారు ఒంగోలులో నిర్వహించిన అగాన్ జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో స్థానిక చీమకుర్తి పబ్లిక్ స్కూలు విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. సీనియర్స్ స్థాయి-1 విభాగంలో అడక అపూర్వ మొదటి బహుమతి సాధించింది. సీనియర్స్ స్థాయి-2 విభాగంలో గవడగట్ల ఈశ్వర్ రెండో బహుమతి పొందాడు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విజేతలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎన్ చంద్రశేఖర్, డైరక్టర్ ఎన్ విద్యాపవన్, అకడమిక్ అడ్వయిజర్ కె హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు పి వీరాస్వామి, అకడమిక్ ఇన్‌చార్జి పి కోటేశ్వరరావు, బి అనసూయ పాల్గొన్నారు.

# నష్టపరిహారం కోసం పసుపు రైతుల ధర్నా

**ప్రజాశక్తి - వేమూరు**

గుంటూరు జిల్లా దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పసుపు బాదిత రైతులకు ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు గుంటూరు జిల్లాలోని రైతులతో పాటు బాపట్ల జిల్లా భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల రైతులు పాల్గొన్నారు. రైతు పసుపు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్ మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీలో ప్రమాదం జరిగి 37రోజు లైనప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. మార్చి 1నుండి పసుపు రైతులకు న్యాయం జరగాలని చేపట్టే నెరవేదిక నిరాహార దీక్షలకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రమాదంలో రైతులకు రూ.100కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని అన్నారు. జిడిసిసిబి మాజీ చైర్మన్, రేపల్లె మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పసుపు నష్టం జరిగిన రైతులకు క్వింటాకు రూ.12వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ రైతుల నుండి బీమా, అద్దె వంటి వాటిని ముక్కుపిండి వసూలు చేసుకున్నారు తప్ప రైతుల జాబితా కూడా యాజమాన్యం ఇవ్వడంలేదని అన్నారు. కార్యక్రమంలో మొలక సాంబిరెడ్డి, అధ్యక్షులు రాజశేఖరరెడ్డి, ఈదర పూర్ణచంద్రరావు, మద్దన సాంబశివరావు , హుస్సేన్ ఖాన్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ వద్ద ధర్నా చేస్తున్న పసుపు రైతులు

# సిద్ధం ఓ పెద్ద పండుగ: హనిమిరెడ్డి

**ప్రజాశక్తి - అద్దంకి**

ఎన్నికల యుద్ధానికి కార్యకర్తలను సమాయత్తం చేస్తూ జగనన్న నిర్వహిస్తున్న సిద్ధం సభలు వైసీపీ శ్రేణులకు ఓ పెద్ద పండుగ లాంటివని వైసిపి ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. ప్రతి కుటుంబం అందులో భాగస్వామ్యమై ఆనందంతో జయప్రదం చేయాలని కోరారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసిపి ముఖ్య నాయకులతో సమక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిద్ధం పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న వస్తున్నాడు అంటే జన సముద్రాలు ఏర్పడు తున్నాయని అన్నారు. ఆ జన సముద్రాలను చూసి ప్రతిపక్ష పార్టీలకు వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఈ రెండు నెలల కాలంలోనే అన్ని వివాదాలు సమిసిపోయి కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తున్నారని అన్నారు. సిద్ధం ముగింపు సభకు అన్ని గ్రామాలకు వాహనాలను ఏర్పాటు చేశామని అన్నారు. మన కార్యకర్తలను బెదిరించి, భయపెట్టి ప్రలోభాలకు గురిచేసి టిడిపిలోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అటువంటి వారి పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. అందుకు అందరి ఆశీర్వాదాలు కావాలని కోరారు.

సిద్ధం పోస్టర్ విడుదల చేస్తున్న హనిమిరెడ్డి

# టిడిపిలో చేరిన కళ్లం హరినాథరెడ్డి

**ప్రజాశక్తి - బాపట్ల**

నియోజకవర్గంలో వైసిపి నేతలు టిడిపిలోకి వలస బాట పట్టారు. ప్రముఖ న్యాయవాది, వైసిపి సీనియర్ నేత కళ్ళం హరినాథరెడ్డి టిడిపి బాపట్ల అభ్యర్ధి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. చంద్రబాబు స్వయంగా పార్టీ కండువా కప్పి హరినాథరెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. నరేంద్ర వర్మతో కలిసి పనిచేసి పార్టీ గెలుపునకు సహకరించాలని చంద్రబాబు కోరారు. స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతిపై హరినాథరెడ్డి మొదటి నుండి వ్యతిరేకత వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దక్షణ మధ్య రైల్వే బోర్డ్ మాజీ సభ్యులు షేక్ నియాజీ టిడిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో బహిరంగంగానే కోన రఘుపతిని ఓడించాలని రెడ్డి సామాజిక వర్గంతో కలిసి కళ్ళం హరినాథ రెడ్డి ప్రచారం చేశారు. మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధనరెడ్డి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వీరితో పాటు తెర వెనుక మరి కొందరు రెడ్డి సామాజిక వర్గం నాయకులు కోన రఘుపతి ఓటమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెడ్డి సామాజిక వర్గాన్ని కూడగడుతున్నట్లు సమాచారం. ఈసారి ఎన్నికల్లో రఘుపతిని ఓడించడమే లక్ష్యంగా పలువురు రెడ్డి సామాజిక వర్గ నాయకులు అంతర్లీనంగా వైసిపి వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజకీయ కుటుంబ నేపథ్యం, రాజకీయ నైపుణ్యం కలిగిన కోన రఘుపతి ప్రత్యర్థుల రాజకీయ ఎత్తుగడలను ఏ విధంగా అధిగమిస్తారనేది సర్వత్రా చర్చ జరుగుతోంది.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన హరినాదరెడ్డి

# 'కర్ర సాము' గురువు ఆదినారాయణ మృతి

**ప్రజాశక్తి - పంగులూరు**

సిపిఎం సానుభూతి పరుడు, కర్ర సాము గురువు బాచిన ఆదినారాయణ (89) వృద్ధాప్యం కారణంగా ఆదివారం రాత్రి గుంటూరులోని ఆయన కుమారుడి ఇంటి దగ్గర మృతి చెందారు. మృత దేహాన్ని స్వగ్రామమైన పంగులూరు తీసుకొచ్చి సోమవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఆదినారాయణ మొదటి నుండి కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరుడు. గ్రామంలోని సిపిఎం నాయకులతో సన్నిహితంగా ఉంటూ పార్టీకి అనుకూలుడుగా మెలిగేవారు. ఆయన కుమారుడు బాచిన రామబ్రహ్మం కూడా కొంతకాలం సిపిఎం సభ్యునిగా గ్రామంలో పనిచేశారు. ఆదినారాయణ కర్ర సాము నేర్చుకొని కొన్ని దళాలకు శిక్షణ ఇచ్చి మంచి కర్ర సాము క్రీడాకారులను తయారు చేశాడు. ఆయన గురువుగా ఉంటూనే కర్ర సాము ప్రదర్శనల్లో పాల్గొని అనేక బహుమతులు సాధించారు. గ్రామంలో రెండు దళాలకు కర్ర సాము నేర్పించారు. అనేక చోట్ల ప్రదర్శనలు ఇచ్చాడు. ప్రస్తుతం ఆయన కుమారుడు రామ బ్రహ్మం దగ్గర గుంటూరులో ఉంటున్న ఆయన వృద్ధాప్యం కారణంగా మరణించాడు. ఆయన కుమారుడు రామబ్రహ్మంతో పాటు కుమార్తెలు అంజమ్మ, సుజాతలు ఉన్నారు. ఆయన మృత దేహాన్ని సిపిఎం రాష్ట్ర నాయకులు నాగబోయిన రంగారావు, జిల్లా నాయకుడు రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, కళాకారుడు నందవరపు జాన్ సాహెబ్, కర్ర సాము శిష్యులు తలపనేని సుబ్బారావు, బాచిన తిరుపతయ్య, అద్దంకి మల్లయ్య, పంగులూరు సొసైటీ అధ్యక్షులు తలపనేని సుధాకరరావు పరామర్శించి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

బాచిన ఆదినారాయణ

## సక్రమంగా విధులు నిర్వహించాలి

**ప్రజాశక్తి - పర్చూరు**

నియోజకవర్గంలోని 295పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని ఇఆర్ఒ కె వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు వచ్చు ఫారం 6, 7, 8 క్లయిముల విచారణలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. సిఇఒ అనుమతి పొంది తొలగించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ సమయంలో పోలింగ్ కేంద్రాల సౌకర్యాలు చూడాలని కోరా రు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి ఘటనలు జరుగుతున్నా, లేక జరిగే అవకాశం ఉన్నా వెంటనే స్థానిక ఎఇఆర్‌ఒలకు తెలపాలని కోరారు. ఎన్నికల సమాయాత్తం పనుల్లో భాగంగా వచ్చు అధికారులకు సహకారం అందించాలని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ సిహెచ్ సుబ్బయ్య, ఇంకొల్లు ఎఇఆర్ఒ పి ప్రమీల, బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఇఆర్ఒ వెంకటేశ్వర్లు

## పౌష్టికాహారం పంపిణీ

**ప్రజాశక్తి - పర్చూరు**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాగులపాలెంలో గల నాగుబడి రంగయ్య, అచ్చుమ్మ బధిరుల పాటశాల్లో ప్రభుత్వ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నలబై రోజులు పాటు పౌష్టిక ఆహారం అంద చేసే కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ, చెవిటి పిల్లలకు తోడ్పాటు అంద చేయటం సంతోషంగా ఉందని అన్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ హెచ్‌ఎం సిహెచ్ ఉమాదేవి రోటరీ సభ్యులు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కోమటి ఆంజనేయులు, కోడూరు సుబ్రహ్మణ్య చారి, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.ం

## ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

**ప్రజాశక్తి - రేపల్లె**

స్పందనలో వచ్చే అర్జీలు రీ ఓపెన్‌కు ఆస్కారం లేకుండా అర్జీదారులు సంతృప్తి స్థాయి పెంచే విధంగా పరిష్కారం ఉండాలని ఆర్‌డిఒ హేలా షారోన్ ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన అర్జీదారుల నుంచి 5వినతులను స్వీకరించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అన్నారు.

## నల్లి తెగులుతో దెబ్బతిన్న కంది పైరు

**ప్రజాశక్తి - సంతమాగులూరు**

మండలంలో ఈ ఏడాది కంది పైరు సాగు చేసిన రైతులు మిచౌంగ్ తుఫాన్ తాకిడికి నల్లి తెగులుతో దిగుబడులు తగ్గి కుదేలయ్యారు. రైతులు సాగునీరు రానందున వరికి బదులుగా 16వందల ఎకరాల్లో కంది సాగు చేశారు. కౌలు రైతులు ఎకరానికి రూ.10వేలు ముందుగా కౌలు చెల్లించి సాగు చేశారు. ఎకరానికి ఎరువులు, పురుగు మందులతో కలిపి రూ.50వేలపైగా ఖర్చు చేశారు. కంది పైరు పూత దశకు వచ్చేసరికి మిచౌంగ్ తుఫాన్ తాకిడి తగిలి పూత రాలిపోయింది. తర్వాత కొంచెం కోలుకున్న కంది పైరుపై నల్లి తెగులు సోకి ఉన్న పూత, పిందెలు రాలిపోయి కంది చెట్లు అలంకారంగా మారాయని పుట్టావారిపాలెం గ్రామానికి చెందిన రైతులు అద్దంకి నాగేశ్వరరావు, ఆవుల నాగరాజు, మాదాల సుబ్బారావు, నల్లగొర్ల వేణుబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లి తెగులు సోకడంతో ఎకరానికి 8క్వింటాళ్లకుపైగా రావలసిన దిగుబడి కేవలం ఒక క్వింటా కందులు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా కందులు రూ.7వేలు ధర పలుకు తోందన్నారు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలోనని కంది సాగుదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కంది సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం అందజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కంది పంట చూపుతున్న రైతు

## పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

సిబ్బందితో మాట్లాడుతున్న బృందం

పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలను సోమవారం వైద్యుల బృందం తనిఖీ చేసింది. వైద్యశాఖ పర్యవేక్షకురాలు డాక్టర్ సుష్మ చికిత్సలు పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. పరిసరాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. పలు సూచనలు చేశారు. రోగులకు మరింత మెరుగైన చికిత్సలు అందించాలని కోరారు. జరగనున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దదోర్నాల గుండా వచ్చి వెళ్లే భక్తుల రద్దీ అధికంగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో చికిత్సలు పొందేందుకు ఎవరైనా వస్తే వారికి మెరుగైన చికిత్సలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ భాస్కర్‌కుమార్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ రసూల్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సేవ చేసేందుకే రాజకీయాల్లోకి: అన్నా

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

సమాజానికి సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక కళ్యాణ మండపంలో ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సేవకుడిగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేసి తన విజయానికి తోడ్పడాలని కోరారు. ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పిటిసి ఏడుకొండలు మాట్లాడారు. తొలుత బస్టాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని 846 గ్రూపులకు రూ.7.65 కోట్ల నిధులను పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు ఆసరా లబ్ధి బ్యాంకులో జమ చేసినట్లు తెలిపారు. మండల ఉపాధ్యక్షులు మిట్టి వెంకట్ రెడ్డి మాట్లాడారు. మాజీ జెడ్పిటిసి, మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ కల్లం సుబ్బమ్మ, ఎంపిడిఓ ఆర్ జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు గొంగటి జెనీఫా, మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్‌రావు, ఇందిరా ఏపిఎం కర్నాటి గోపాలకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ సురవరపు పెద్దవెంకటరెడ్డి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు స్వప్న, సీసీలు, మాజీ అధ్యక్షురాలు యంబాడి ఈశ్వరమ్మ, రేగడపల్లి, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, వాగుమడుగు సర్పంచ్ బి జోసెఫ్ కమలాకర్‌రావు, రాష్ట్ర ఎంపీటీసీల సంఘం మాజీ కార్యదర్శి రమణారెడ్డి, మండల మాజీ కన్వీనర్ రాసమల్ల వెంకటరామిరెడ్డి, ఎస్సీ సెల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్నా వెంకట రాంబాబు

నీటి సమస్య పరిష్కరించాలని ధర్నా చేస్తున్న జనం

## నీటి కోసం రోడ్డెక్కిన జనం

**ప్రజాశక్తి-మార్కాపురం**

మండల కేంద్రమైన తర్లుపాడులోని రైల్వే గేటు వద్దగల రజక కాలనీ, నాయుడుపల్లె కాలనీలలో నీటి సమస్యతో నెలల తరబడి జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు మూడు నెలలుగా నీరు అందుబాటులో లేదు. నీటి కోసం అక్కడి జనం అష్టకష్టాలు పడాల్సివస్తోంది. ఓపిక నశించిన జనం సోమవారం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. తర్లుపాడు-మార్కాపురం రహదారిపై రాస్తారోకో చేపట్టారు. సుమారు గంటన్నర పాటు ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సమస్య తీరుస్తారా లేదా అంటూ అధికారులను నిలదీశారు. ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్య తీసుకుపోయినా పరిష్కారం కాలేదన్నారు. ఇన్‌ఛార్జి ఎం చంద్రశేఖర్ ఆందోళనకారుల వద్దకు వచ్చారు. తక్షణమే ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

## షైనింగ్ స్టార్స్ విద్యార్థుల విశేష ప్రతిభ

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో స్థానిక షైనింగ్ స్టార్స్ ఇలిట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. ఆదివారం ఒంగోలులో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో షైనింగ్ స్టార్స్ ఇలిట్ స్కూల్ ఇద్దరు విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. ఆ పాఠశాల ఒకటో తరగతి విద్యార్థి షేక్ అబ్దుల్ షాజ్ ఐదో తరగతి విద్యార్థి షేక్ రోషిణి మూడో స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో విశేష ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సిహెచ్ అనిత సోమవారం అభినందించారు.

## టీడీపి తీర్థం పుచ్చుకున్న 50 కుటుంబాలు

**ప్రజాశక్తి-గిద్దలూరు**

నగర పంచాయతీ పరిధిలోని 17వ వార్డులో టీడీపీ గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో బీసీ నాయకులు రంపే గంగయ్య యాదవ్ వారి అనుచరులు 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన రంపే చిన్న గంగయ్య, పగడాల పిచ్చయ్య, రంపే శ్రీను, గంగాధర్, రవిశంకర్, విజయ్, గంగుల సిద్దయ్య, ఇరగనబోయిన చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి-దర్శి**

టైలర్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో దర్శి నియోజకవర్గ టైలర్స్ అసోసియేషన్ మెంబర్లు నాగేశ్వరరావు, నాగరాజులు ఆధ్వర్యంలో గరికపాటి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకముందు ముండ్లమూరు మండలం పులిపాడు నాయకులు, కార్యకర్తలతో కలిసి గరికపాటి మాట్లాడారు. ఒంగోలులో జరిగిన బీసీ గర్జనలో మాట్లాడారు.

## సిద్ధం సభను జయప్రదం చేయాలి: దద్దాల

**ప్రజాశక్తి-కనిగిరి**

మార్చి 3న మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ కోరారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షత వహించారు. దద్దాల మాట్లాడుతూ సిద్ధం మహాసభను జయప్రదం చేసేందుకు కనిగిరి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## పేదల భూములు వారికే ఇప్పించండి: సిపిఎం

**ప్రజాశక్తి-చీమకుర్తి**

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు

ఎవరూ కొనగూడదనీ, అమ్మకూడదనీ పేదల భూములపై పెత్తందారులు సాగిస్తున్న దౌర్జన్యాన్ని ఆపి, వారి భూములు వారికే అప్పగించాలని సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు డిమాండ్ చేశారు. ముప్పావారిపాలేనికి చెందిన పేద, దళితులకు 1977లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం భూములను మంజూరు చేసింది. ఆ భూములు పెత్తందారులు కొందరూ కౌలు పేరుతో అనుభవిస్తూ, తృణమో, ఫలమో ఇస్తూ పెత్తందారులు ఆ భూములు ఇప్పుడు మీవి కావని బెదిరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావుతో కలిసి పేద దళితులు తహశీల్దారును కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ పేదల భూములను వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూమి హక్కుదారులు బి ప్రభాకర్, బి సుబ్బారావు, రాధ, పిచ్చయ్య, అంకమ్మరావు, లాజర్ పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో భవిష్యత్తు భద్రం

### ఇంటర్ మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్ సభలో ముత్తుముల అశోక్‌రెడ్డి

**ప్రజాశక్తి-గిద్దలూరు**

విద్యార్థులతో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

వంద మందిలో ఉన్నా మీకు ఓ ప్రత్యేకత ఉండాలంటే చదువు ఒక్కటే మార్గమని మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాలులో సాహితీ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే వేడుకల సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఒక పేద కుటుంబానికి సమాజంలో ఉన్నత స్థానం కలగాలంటే ఒకే ఒక మార్గం విద్య అని, సాధారణ వ్యక్తులను సైతం ప్రపంచం గర్వించే స్థాయికి చేరుస్తుందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి మాట్లాడుతూ జీవితమన్నది పరీక్షల కంటే ఎంతో విలువైనదని, పరీక్షలు జీవన్మరణ సమస్య కానేకాదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి కొండారెడ్డి మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులకు, సాహితీ విద్యాసంస్థపై నమ్మకం ఉంచి వారి బిడ్డలను చదివిస్తున్న తల్లిదండ్రులకు, ఉన్నత ఫలితాలను సాధించడానికి కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్లు జి రంగస్వామిరెడ్డి, కే రామిరెడ్డి, ఎం చంద్రశేఖర్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, సుబ్బారెడ్డి, శివ, కళాశాల అధ్యాపకులు పి శిరీషరెడ్డి, కె భాస్కర్, బి నాగిరెడ్డి, పి మురళీమోహన్‌రెడ్డి, ఎం శివశంకర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల గని 'మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల'

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెంలోని మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల ఉద్యోగాల గని అని వైసీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెంలోని మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెనుకబడిన ఈ ప్రాంతంలో ఒకేషనల్ కళాశాలను స్థాపించి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడం శుభ పరిణామమని అన్నారు. మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల నిర్వహిస్తూ వందల మందికి ఉపాధి కల్పించిన ఆ కళాశాల అధినేత బి వెంకటేశ్వర్లు నాయక్ అభినందనీయుడన్నారు. అనంతరం తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, మాజీ ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యులు ఎలిశల కోటేశ్వరరావు, నాయకులు హరిబాబు నాయక్, బాలు నాయక్, పి రాములు నాయక్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే వలసలు లేకుండా చేస్తా: డాక్టర్ ఉగ్ర

### బెంగుళూరులో కనిగిరి ప్రాంత వాసుల ఆత్మీయ సమావేశం

**ప్రజాశక్తి-కనిగిరి**: అండగా ఉండి తనను గెలిపిస్తే వలసలు లేకుండా చేస్తానని కనిగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బెంగళూరులో సోమవారం జరిగిన కనిగిరి ప్రాంతవాసుల ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కనిగిరిలో నిమ్జ్ ఏర్పాటుతో ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని, తద్వారా వలసలు నివారించవచ్చని అన్నారు. కనిగిరి ప్రాంతంలో ఫార్మా హబ్‌ను ఏర్పాటు చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిమ్జ్, ఫార్మా హబ్ వస్తే ఉద్యోగ, ఉపాధి కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్‌కు అవకాశం ఇస్తే అన్ని విధాలా మోసపోయామని, మరోసారి మోసపోతే మనల్ని మనం మోసం చేసుకున్నట్లేనని తెలిపారు.తనపై నమ్మకంతో మొదటి జాబితాలో అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయ మని, అండగా ఉండి ఆశీర్వదిస్తే కనిగిరిలో టీడీపీ జండా ఎగురవేద్దామని తెలిపారు. ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఆయనకు కనిగిరి ప్రాంత వాసులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించి మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ నాయకులు, కనిగిరి ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో శిక్షణా తరగతులు

**ప్రజాశక్తి-కొండపి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొండపి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత శిక్షణా తరగతులు ఇస్తామని స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ ఎం గోపికృష్ణ, స్కిల్ హబ్ ట్రైనర్ వి సాయి శిరీష తెలిపారు. స్కిల్ హబ్ సెంటర్‌లో 10వ తరగతి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ స్కిల్ హబ్ సెంటర్స్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు, అసిస్టెంట్ బ్యూటి తెరపిట్స్ కోర్సులో మూడు నెలల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29వ తేదీలోపు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం 8897964505, 91210 64221 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

## వైసీపీ గూటికి చేరిన 25 కుటుంబాలు

**ప్రజాశక్తి-వెలిగండ్ల:** వెలిగండ్ల మండలం రాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎస్సీ పాలెంలోని 25 కుటుంబాల ప్రజలు ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీ కండువా కప్పి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తిరిగి వైసిపి సొంతగూటికి అందరం కలిసికట్టుగా పనిచేసే జగన్మోహన్‌రెడ్డి నియమించిన దద్దాల నారాయణయాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. యారాసి నాగేశ్వరరావు, కొటికల చెన్నయ్య, యారాశి రమణయ్య, బత్తుల తిరుపతయ్య, బైర్ల లక్ష్మయ్య, యారాశి బద్రి, గొట్టిముక్కల పిచ్చయ్య, గొట్టిముక్కల ఆదిలక్షమ్మ, యారాశి పద్మ, బైండ్ల సుగుణ, శ్రీరామ్, మేరమ్మ, మిట్ట ఆదిలక్ష్మి తదితరులు పార్టీలో చేరారు.

## వింత దూడ జననం

**ప్రజాశక్తి - పంగులూరు**

పంగులూరు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ఓ గేదెకు వింత దూడ జన్మించింది. 2తలలు, 8కాళ్లతో జన్మించిన ఈ దూడ పుట్టిన కొద్దిసేపటికి ప్రాణాలు కోల్పోయింది. స్థానిక పశువుల హాస్పిటల్లో పర్మినెంట్ డాక్టర్ లేకపోవడంతో వైద్య సహాయం అందక చనిపోయినట్లు పశుపూషకులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన రాయని వీరరాఘవయ్య అనే రైతుకు చెందిన సూడి గేదె, సోమవారం మధ్యాహ్నం ఈనేందుకు సిద్ధమైంది. సుమారు మూడు గంటల పాటు ఈనేందుకు బాధలు పడుతూనే ఉంది. గ్రామంలోని పశువుల హాస్పిటల్లో డాక్టర్ ఉన్నాడేమోనని రైతులు ప్రయత్నిస్తే డాక్టరు లేడు. కనీసం అందులో పని చేసే వారు కూడా ఎవరూ లేకపోవడంతో రైతులే గేదె ప్రసవానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించారు. రెండు కాళ్లు కొంత రావటంతో రైతులకు గేదె కడుపులో దూడ అడ్డం తిరిగిందేమోనని అనుమానం వచ్చింది. డాక్టర్ లేకపోవడంతో పశుపోషకులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రెండేళ్ల క్రితం సుమారు రూ.40వేల విలువచేసే ఎద్దు కూడా మరణించిందని తెలిపారు. ఇలా ఎన్నో మూగ జీవాలు మృతి చెందుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు రైతుల ఇబ్బందులను గమనించి పశువుల హాస్పిటల్‌కు పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలని కోరారు.

2తలలు, 8కాళ్లతో పుట్టిన దూడ

## అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - వేటపాలెం**

మండలంలోని శ్రీ సాయి స్కూల్లో విద్యార్థులు అబాకస్ పోటీల్లో ప్రతిభ చాటారని పాఠశాల సెక్రటరీ షేక్ అక్బర్ సర్దార్ తెలిపారు. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఒంగోలులోని సెయింట్ థెరీసా స్కూల్ నందు జోనల్ స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో 50పాఠశాల నుంచి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొనగా తమ స్కూలు విద్యార్థులు జోనల్-3లో తమ విద్యార్థి సుమయ కౌసర్ ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. విజువలైజేషన్‌కు సంబంధించిన మొదటి బహుమతిని అంజామాన్ సాధించారని తెలిపారు. జూనియర్ విభాగంలో సమీరా కౌసర్, కరిముల్లా షా కన్సోలేషన్ బహుమతులు సాధించారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ప్రజాశక్తి - చీరాల**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని దేవాంగపురి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వంలో లబ్ధిదారులతో నేరుగా కలిసి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.

పెన్షన్ ఇస్తున్న వెంకటేష్

**వేటపాలెం :** జగనన్న సంక్షేమ పథకాలతో నిరుపేదల ఆర్థిక ఎదుగుదల మెరుగుపడిందని, పేదలకు బరోసాగా ఉన్నాయని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయితీ కార్యాలయం వద్ద గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో నేరుగా కలిసి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. తనకు ప్రమాదం జరగడం వల్ల కొద్ది ప్రాంతంలో గడప గడపకు రాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారావు, దంతం వెంకట సుబ్బారావు, లేళ్ల శ్రీధర్, పల్లపోలు శ్రీనివాసరావు, కట్టా గంగయ్య, చల్లా జనార్ధనరావు, సీత మహాలక్ష్మి, దంతం హనుమంతు, కర్ణ లక్షరావు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**ప్రజాశక్తి - నిజాంపట్నం**

స్థిరమైన, భద్రమైన, సముచితమైన ఆర్థిక సేవలు పొందేందుకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఎంతో అవసరమని ఎస్బీఐ మేనేజర్ బి రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ జీవి ఉదయ శంకర్ అన్నారు. ఆర్బీఐ సహకారంతో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆర్థిక అక్షరాస్యత కేంద్రంను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో బ్యాంకింగ్ సేవలో ఇటీవల కాలంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఎటీఎంలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వంటి ఎన్నో అందుబాటులోనికి వచ్చాయని అన్నారు. అయితే వీటి నిర్వహణపై ఖాతాదారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండడం లేదని అన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వైడివి రామకృష్ణ, సీసీ శేషవతారం, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రాయిన రాజా శివశంకర్ బాబు, గద్ది జీవన్ బాబు పాల్గొన్నారు.

శిక్షణ కేంధ్రం ప్రారంభిస్తున్న రవీంధ్రకుమార్

**పర్చూరు :** ఆర్బీఐ డిఈఏ ఫండ్ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత కేంద్రంను యుబిఐ రీజనల్ హెడ్ చంద్రశేఖరరావు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. సిఎఫ్ఎల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఏపీ వైపిఎంజెజెబివై పథకాల ఆవశ్యకత తెలిపారు. అనంతరం అవార్డు వైస్ ప్రెసిడెంట్ బాజీ ఆహుతులకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు చిరు హాసన్, నాగులపాలెం కెనరా బ్యాంక్ స్టాఫ్ బ్రహ్మం, యూపీఐ బ్యాంక్ ప్రతినిధులు, ఏపీఎం లాజరు, సీసీలు, యానిమేటర్లు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పాల్గొన్నారు.

# క్రీడాకారులు దేశానికి తరగని సంపద

**ఫార్మసీ కళాశాలలో ప్రతిభోత్సవ్ క్రీడలు ప్రారంభం**

**ప్రజాశక్తి - బాపట్ల**

క్రీడాకారులు దేశానికి తరగని సంపదని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల ఫార్మసీ కళాశాల్లో రెండ్రోజుల పాటు జరిగే ప్రతిభోత్సవ్- 2024 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో విద్యతోపాటు మానసిక వికాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12ఫార్మసీ కళాశాల నుండి 274మంది విద్యార్థులు వివిధ రకాల క్రీడా పోటీల్లో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి తెలిపారు.

మాట్లాడుతున్న ముప్పలనేని శ్రీనివాసరావు

కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గెల్లి దిలీప్ కుమార్, డి రామ్మోహనరావు, సంయుక్త కార్యదర్శి కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ, వివిధ ఫార్మసీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సిద్ధం సభ పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

మార్చి 3న మేదరమెట్లలో నిర్వహించ తలపెట్టిన సిద్ధం సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు కోరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కృషిచేసి సిద్ధం సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ, బుడ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ రత్న ప్రసాద్, మాజీ ఎంపీపీ చన్ను కోటేశ్వరరావు, పైనం ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు.

సిద్ధం సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మోపిదేవి, డాక్టర్ గణేష్

**పర్చూరు :** సిద్ధం సభ పోస్టర్‌ను వైసిపి ఇన్‌చార్జి యడం బాలాజీ సోమవారం ఆవిష్కరించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు వైసిపి సిద్ధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో భవనం రాజగోపాలరెడ్డి, చెరుకూరు సర్పంచి పేరం సుబ్బారావు, మాజీ ఎంపిపి కొల్లా వెంకట్రావు, గాదె సురేష్, దగ్గుబాడు సర్పంచి రవీంద్రనాద్ ఠాగూర్, కొల్లా శ్రీహరి, వై హరిప్రసాద్, కంచనపల్లి రమేష్, గాజుల రమేష్ పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి మద్యంతో పెరిగిన మరణాలు

**ప్రజాశక్తి - అద్దంకి**

గొట్టిపాటి రవికుమార్

మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చాడని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. మద్యపాన నిషేధం పేరుతో మహిళల్ని దారుణంగా వంచించాడని అన్నారు. తన బొక్కసం నింపుకోవడానికి ఏకంగా రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అమ్మకానికి గేట్లు ఎత్తాడాని ఆరోపించారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేయడానికి వీల్లేకుండా 15ఏళ్ల పాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని జగన్ అప్పుల కోసం తాకట్టు పెట్టాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో జగన్‌రెడ్డి మద్యం అమ్మకాల్లో ఎందుకు డిజిటల్ కరెన్సీ అమలు చేయలేదని ప్రశ్నించారు. నగదు చెల్లింపులైతే తేలిగ్గా తాడేపల్లి ఖజానాకు తరలించు కోవచ్చన్న ఆలోచనతోనే ఇన్నాళ్లు మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్ చెల్లింపులు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్మోహన్‌రెడ్డి అమ్ముతున్న నాసిరకం మద్యం తాగి దాదాపు 35లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బ తిని ఆస్పత్రి పాలయ్యారని అన్నారు. 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయని అన్నారు. వాటి బారినపడి యువత నిర్వీర్యమై పోతున్నారని తెలిపారు. వైసిపి పాలనలో 4లక్షల బెల్ట్ షాపులు మొబైల్ షాల్‌లో పెట్టించి ప్రజల రక్త మాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. చిన్నపాటి వ్యాపారాలు కూడా డిజిటల్ పేమెంట్స్ అనుమతిస్తుంటే మద్యం షాపుల్లో ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. 3రాజధానులు చేస్తానన్న జగన్‌రెడ్డి మూడు ప్రాం తాల్లో మూడు ప్రధాన నగరాలను మాత్రం గంజాయి హబ్‌లుగా మార్చాడని ఆరోపించారు. తిరుపతి, విజయ వాడ, విశాఖపట్నం నగరాలు గంజాయి, మాదక ద్రవ్యా లకు కేంద్రాలుగా మారాయని అన్నారు. ఈ తంతు పూర్తి గా సిఎం, వైసిపి నేతల కనుసన్నల్లో నడుస్తుందని అన్నారు.

## వాలీబాల్ విన్నర్స్‌గా సెయింట్ ఆన్స్ జట్టు

**ప్రజాశక్తి - వేటపాలెం**

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు నరసరావుపేటలోని ఈశ్వరి ఇంజినీరింగ్ కాలేజి ఈస్వర్ - 2024 పోటీల్లో వాలీబాల్ టోర్నమెంట్‌లో విన్నర్స్ గెలుపొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు తెలిపారు. నరసరావుపేట ఈశ్వరి ఇంజినీరింగ్ కాలేజ్ ఈశ్వర్ ఫేస్ట్ -2024 సందర్భంగా జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారని ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు తెలిపారు. పోటీల్లో ఆంధ్ర, తెలంగాణాలోని 21కళాశాలల నుండి వాలీబాల్ జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఫైనల్ పోటీలో ఒంగోలు పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టును ఓడించి విన్నర్స్ గా నిలచినట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. విజేతలుగా నిలిచిన జట్టుకు నగదు బహుమతి అందజేశారని తెలిపారు. సందర్భంగా కళాశాల మేనేజరు ఆర్‌వి రమణ మూర్తి అభినందించారు.

## వేరుశనగలో ఆకుమచ్చ తెగులు

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

మండలంలో 2600 ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశారని ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. ప్రస్తుతం పంట బాగానే ఉందని అన్నారు. అక్కడక్కడ తిక్క ఆకు మచ్చ తెగులు లక్షణాలు కనిపిస్తున్నాయని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన వేరుశనగ పంటను సోమవారం పరిశీలించారు. తిక్క ఆకు మచ్చ తెగులు పంట వేసిన 30రోజుల్లో కనిపిస్తుందని అన్నారు. ఈ మచ్చలు గుండ్రంగా ఉండి ఆకు పైభాగాన ముదురు గోధుమ రంగులో ఉంటాయని తెలిపారు. ఆలస్యంగా వచ్చే ఆకు మచ్చ తెగులు ఆకు అడుగుభాగాన చిన్న చిన్నవిగా నల్లని ఊదా రంగులో ఉంటాయని తెలిపారు. కాండంపై భాగాన, ఆకు కాడలపైన, ఊడలపైన కూడా ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే నివారణకు ఎకరాకు 400గ్రాముల మాంకో జెబ్, కార్బన్డిజం 200గ్రాములు లేదా క్లోరోదాల్ నిల్ 400 గ్రాములు లేదా హెక్సా కోనజోల్ 400 మిల్లీమీటర్లు 200లీటర్ల నీటిలో కలిపి మొదటిసారి 15 రోజుల తర్వాత రెండోసారి పిచికారి చేయాలని తెలిపారు.

## విస్తృతంగా టిడిపి మేనిఫెస్టో ప్రచారం

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

మండలంలోని ఆరుంబాక గ్రామంలో టిడిపి తలపెట్టిన బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరుతో టిడిపి, జనసేన మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ పథకాలను వివరించారు. తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. గుల్లపల్లి, ఆరుంబాక పంచాయతీ పరిధిలోని పొదిలివారిపాలెం, పులిగడ్డ వారిపాలెం గ్రామాల్లో పర్యటించారు. మహిళలు, వృద్ధులకు కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమారస్వామి, మారిశెట్టి వెంకట వరప్రసాద్, అందుల వెంకటేశ్వరరావు, ఏనుగుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సిద్ధం సభా స్థలం పరిశీలించిన ఎస్పీ

**ప్రజాశక్తి - మేదరమెట్ల**

మార్చ్ 3న కొరిసపాడు మండలం పి గుడిపాడు వద్ద జరగనున్న సిద్ధం సభా ప్రదేశాన్ని ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం పరిశీలించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సభకు వస్తుండటంతో సభ జరిగే ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్లేస్‌లో ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆయన వెంట చీరాల డిఎస్పి ఎస్ ప్రసాదరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ వి మల్లికార్జునరావు, సీఐ శివరామ కృష్ణారెడ్డి, సిఐ పి కృష్ణయ్య, సంతమాగులూరు సీఐ సీతారామయ్య, మార్టూరు సిఐ వి రాజశేఖర్, చీరాల సీఐ ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎస్పి

## చంద్రబాబును కలిసిన నరేంద్రవర్మ

**ప్రజాశక్తి - బాపట్ల**

టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తనను ప్రకటించడం పట్ల టిడిపి అధినేత చంద్రబాబుకు టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి బాపట్లలో టిడిపి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. బాపట్లలో విజయం సాధించి చంద్రబాబుకు కానుకగా ఇస్తానని నరేంద్ర వర్మ తెలిపారు.

బాబును కలిసిన వర్మ

## మంత్రి సురేష్‌కు పాస్టర్ల మద్దతు

**ప్రజాశక్తి - టంగుటూరు**

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పాస్టర్ల ప్రతినిధి ఇండ్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక హోలీ ఫెయిత్ బేతేలు ప్రార్థన మందిరంలో నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సురేష్ నాయకత్వానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానించారు. సమావేశానికి నియోజకవర్గం వ్యాప్తంగా 150మంది పాస్టర్లు, విశ్వాసులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాస్టర్లు ఎం అశోక్, రమేష్, సాంబశివరావు పాల్గొన్నారు.

## ఉద్యోగుల తొలగింపు సరికాదు..

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

వైసిపి ప్రభుత్వ పాలనలో వారికి ఇష్టం లేకపోతే ఏ శాఖలో ఉద్యోగులనైనా తొలగించటం పరిపాటిగా మారిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుగుంట్ల సాయిబాబా ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి సానుభూతిపరులు 8మందిని ఉద్యోగాల నుండి తొలగించినట్లు తెలిపారు. ప్రభుత్వం మారితే తాము కూడా అలాంటి చర్యలకు ఉపక్రమించక తప్పదని హెచ్చరించారు. వైసిపి ఇన్చార్జి అశోక్ బాబు సైతం వైసీపీకి చెందిన కార్యకర్తలకే కండువాలు కప్పి టిడిపి నుండి వైసీపీలో చేరినట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి ఇప్పటికే తలుపులు మూసే ఉందని అన్నారు. తలుపులు తెరిస్తే వైసిపి పూర్తిగా ఖాళీ అవుతుందని అన్నారు. టిడిపి అభ్యర్థిగా నక్కా ఆనందబాబు నాలుగో విడత పోటీ చేయడానికి పార్టీ అధిష్టానం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయసిలరావు , వై కరుణ శ్రీనివాసరావు, కంభం సుధీర్, జంగం సాంసన్ పాల్గొన్నారు.ం

## వైసీపీకి మాజీ జడ్పీటీసీ రాజీనామా

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

మాజీ జెడ్పిటిసి బండారు కుమారి శ్రీనివాసరావు వైసీపీకి సోమవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపిలో తాను జడ్పిటిసిగా పోటీ చేసి గెలుపొందినట్లు తెలిపారు. ఆ పార్టీలో నెలకొన్న విభేదాలు కారణంగా వైసీపీలో గత ఎన్నికలకు ముందు చేరి మెరుగు నాగార్జున గెలుపుకు ఎంతో కృషి చేశానన్నారు. తన వంతు ఆర్థికంగా ఖర్చు చేసి నాగార్జున గెలుపుకు ఎంతో కృషిచేసినప్పటికీ తనకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా చేరిన వారికే పెద్ద పీటలు వేసి గెలుపుకు కృషి చేసిన తనలాంటి వారిని విస్మరించటం బాధాకరంగా ఉందని అన్నారు. తాను మనస్ఫూర్తిగా వైసీపీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా ఉన్న రాజధానిని కూడా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రాజధాని లేనిరాష్ట్రం చేశారని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు సతీమణి కుమారి అతని ఉన్నారు.

## పాలకవర్గం అవసరం

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

తాసిల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న చేనేత నాయకులు

చేనేత కార్మిక సహకార సంఘాలకు పాలకవర్గం లేకపోవడంతో ఉపాధి దూరమవుతుందని, తక్షణమే ప్రభుత్వం పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు పద్మావతికి వినతి పత్రం సోమవారం అందజేశారు. కార్మిక సంఘం జిల్లా నాయకులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడారు. గత ఐదు ఏళ్ళుగా చేనేత సొసైటీలకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా ఇన్చార్జ్ లతో కాలయాపన చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రత్యేక అధికారుల పాలన కూడా లేకపోవడంతో చేనేత సొసైటీలో లావాదేవీలు నిలిచిపోయి బ్యాంకుల ద్వారా కార్మికులకు సొమ్ము ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. రైలుపేట చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు బట్టు వెంకట సుబ్బారావు, రామకోటేశ్వరరావు, మోహనరావు, జగన్మోహనరావు, కోటేశ్వరరావు, పార్థసారథి, సిపిఐ నాయకులు బండారు శ్రీనివాసరావు ఉన్నారు.

# సచివాలయాలతో సమస్యల పరిష్కారం

**మంత్రి ఆదిమూలపు సురేష్**

**ప్రజాశక్తి - శింగరాయకొండ**

సచివాలయం ప్రారంభం చేస్తున్న మంత్రి సురేష్

సమస్యలు సత్వర పరిష్కారం కోసమే సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పాత శింగరాయ కొండ గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లను సోమవారం ప్రారంభించారు. ముందుగా శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంను ఆయన సందర్శించారు. అక్కడ చైర్మన్ పామర్తి మాధవరావు, కార్యనిర్వాహణ అధికారి పి కృష్ణవేణి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాల వ్యవస్థ రూపొందించి వాలంటీర్ల ద్వారా అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. రాజకీయాలు చూడకుండా ప్రతి ఒక్కరికి అర్హత ఉంటే ప్రభుత్వ పథకాలను వచ్చే విధంగా పనిచేస్తున్నామన్నారు. అక్కడ ఉన్న సచివాలయ సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జెడ్‌పి హైస్కూలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. కాలనీకి వెళ్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. త్రాగునీటి కోసం బోర్లు వేస్తున్నామని తెలిపారు. దళిత కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తా నని హామీ ఇచ్చారు. నరసింహనగర్, అయ్యప్ప నగర్, బాలిరెడ్డినగర్‌ను సందర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచి వల్లూరి రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ కత్తి యూన్నీ, యన్నాబత్తిన వెంకటే శ్వరరావు, గాలి బుజ్జి, బాలాజీ, యనమల మాధవి, కొల్లూ రి సాయికోటి, పంచాయతీరాజ్ జెఇ కోట శ్రీహరి పాల్గొన్నారు.

# 29 నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

**ప్రజాశక్తి-కొండపి**

జి.సునీల్‌కుమార్

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో ఈనెల 29 నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. స్థానిక పొగాకు బోర్డు వేలం కేంద్రంలో విలేకర్ల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు 29న జువ్విగుంట క్లస్టర్‌లోని జువ్విగుంట గ్రామం నుంచి 18బేళ్లను వేలానికి అనుమతించినట్లు తెలిపారు. రైతులు వాళ్ల పొగాకు అమ్మకానికి వీలుగా వాళ్ల క్లస్టర్ తేది నాటికి బేళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కొండపి వేలం కేంద్రం పరిధిలో 13 క్లస్టర్లలో 45 గ్రామాలు ఉన్నాయని అన్నారు. వేలం కేంద్రం పరిధిలో 3927 మంది రైతులు, 2776 బ్యారన్లు ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన దాని కంటే రైతులు పండించిన విస్తీరణం 8448 హెక్టార్లు (21220 ఎకరాలు) లో సాగు చేశారని తెలిపారు. 2023-24 సంవత్సరానికి 9.97 మిలియన్ల పొగాకు తమ కేంద్రంకు అనుమతి ఇవ్వగా అందులో 15మిలియన్ల పొగాకును రైతులు పండించినట్లు తెలిపారు. రైతుల పండించిన పొగాకులో 50శాతం బ్రైట్, 30 శాతం మీడియం, 20శాతం లోగ్రేడు పండించినట్లు తెలిపారు.

**గతేడాది 14.17 మిలియన్ల పొగాకు అమ్మకాలు**

2022-23 సంవత్సరంలో కొండపి పొగాకు బోర్డులో 14.17 మిలియన్ల పొగాకు అమ్మకాలు జరిపి రూ.309కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువగా ఉందని తెలిపారు. గత సంవత్సరం సరాసరి రూ.218 పలికిందని, అందులో అత్యధిక ధర రూ.282, అత్యల్ప ధర రూ.150 పలికిందన్నారు. అదే విధంగా బ్రైట్ రకం సరాసరి ధర రూ.223.24, మీడియం సరాసరి ధర రూ.227.10, లోగ్రేడు సరాసరి ధర రూ.202.57 పలికింది.

**భయట అమ్మకాలు జరిపేవారిపై కఠిన చర్యలు**

పొగాకు రైతులు తమ పండించిన పొగాకు పంటను వేలం కేంద్రంలో అమ్మకాలు జరపాలని, అలా కాకుండా బయట అమ్మకాలు జరిపినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పండుగుల్ల, ఎండుఆకులు, నూర బేళ్ళ అవి కూడా వేలం కేంద్రంలో అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. స్టోరేజిలో రైతులు బేళ్ళు ఉంచుతున్నారని స్టోరేజిలో బేళ్లు పెట్టుకొనే ముందు బోర్డు వారి దగ్గరకు వెళ్లి ఎన్ని బేళ్లు ఉంచుతున్నామో తెలపాలన్నారు. అనుమతి లేని బేళ్ళు విజిలెన్సు అధికారులు పట్టుకొనే అవకాశం ఉందని తెలిపారు. కావున రైతులు తప్పని సరిగా స్టోరేజి బేళ్లకు చెందిన రసీదు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాలు లేకపోవడంతో గ్రామాల్లో వేసిన పొగాకు పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. ఒకే సారి ఆకులు పండుతున్నాయని అన్నారు. ఖర్చులు ఎక్కువగా పెరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని బోర్డు అధికారులు సరైన మద్దతు ధరలు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# మామిడిలో సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు

**ప్రజాశక్తి - శింగరాయకొండ**

మామిడి రైతులు ఈ సీజన్లో పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్ అన్నారు. మండలంలోని శానంపూడి గ్రామంలో ఉద్యాన శిక్షణ సంస్థ మామిడి సాగు చేయు ఎఫ్‌పిఒ రైతులకు శిక్షణ నిర్వహించారు. వివిధ రకాల మామిడి మొక్కల గురించి రైతులు పూర్తిగా తెలుసుకోవాలని వివరించారు. ప్రస్తుతం మామిడి తోటలు పిందె, కాయ పెరిగే దశలో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈ పంటలు రాత్రి వేళలో పాకానికి వచ్చిన కాయల నుంచి రసం పీల్చే పురుగులు నివారణ చేయాలని సూచించారు. సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని చెప్పారు. కొమ్మ కత్తిరింపులు ఎలా చేయాలి. అవి కత్తిరించినప్పుడు కలిగే లాభాల గురించి వివరించారు. మామిడికి మంగు నల్లి నుంచి పంటలను రక్షించుకునేందుకు వాళ్ళని దానికి సంబంధించి స్ప్రైన సాఫ్ 0.25 మిల్లీలీటర్లు కలిపి కొట్టాలన్నారు. మామిడిలో తేనెమంచి పురుగు ఉధృతంగా ఉందని అన్నారు. దీని నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంస్థ ప్రిన్సిపాల్ ఎం శ్రీలక్ష్మి మాట్లాడుతూ మామిడి రైతులు నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం ఈ బందం మామిడి రైతు ఎం వెంకటేశ్వర్లు తోటను సందర్శించి అక్కడ మామిడి గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచిన జగన్‌దే విజయం

**ప్రజాశక్తి - పంగులూరు**

మాట్లాడుతున్న హనిమిరెడ్డి

పేద ప్రజలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో పేద ప్రజల పక్షాన నిలబడిన జగన్మోహన్ రెడ్డిదే విజయమని వైసిపి ఇన్చార్జి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని అలవలపాడులో సోమవారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మార్చి 3న జరిగే సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన జగన్‌ను మరోసారి సిఎం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, సర్పంచ్ జకరయ్య, అలవలపాడు ఎంపీటీసీ, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళి

## కృష్ణ మాదిగ సభకు తరలి రావాలి

**ప్రజాశక్తి - పంగులూరు**

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎపి ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా మార్చి 2న అద్దంకిలో జరిగే జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ అరతోటి ఆనంద మాదిగ, నియోజకవర్గం ఇంచార్జ్ వరగాని రమేష్ మాదిగ, మండల అధ్యక్షులు మట్ల కొయ్యరాము మాదిగ, ఉపాధ్యక్షులు కాకాని రమేష్ మాదిగ కోరారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు, రేణింగవరం గ్రామాల్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావుల విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే జిల్లా సమావేశానికి వేలాది మంది మాదిగలు, మాదిగ ఉపకులాలు, ప్రజాస్వామ్య వాదులు, వర్గీకరణను సమ్మతించేవారు పాల్గొనాలని కోరారు.

వాలంటీర్లకు అవార్డులు అందజేస్తున్న బాలాజి

## వాలంటీర్ల సేవలు అభినందనీయం

**ప్రజాశక్తి - పర్చూరు**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం స్థానిక అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపం నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను అభినందించారు. మండలంలోని 314 వాలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి మేకా ఆనంద కుమారి, ఎంపిడిఒ బి శ్రీనివాసరెడ్డి, ఇఒఆర్‌డి ఏ రామకృష్ణ, ఎబి పాలెం పిఎసిఎస్ ఛైర్మన్ గోరంట్ల శివకుమారి, వైసిపి మహిళాధ్యక్షురాలు తులసి నాగమణి, వైసిపి కన్వీనర్ కఠారి అప్పారావు, జెసిఎస్ కన్వీనర్ ముప్పాళ్ల రాఘవయ్య, వైస్ఎంపిపి పి వీరయ్య పాల్గొన్నారు.

## 150 మందికి కంటి పరీక్షలు

**ప్రజాశక్తి - టంగుటూరు**

రావూరి వీనీల 37వ జయంతి సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో రావూరి వీనీల మెమో రియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో వైద్యశిబిరం నిర్వహించారు. 150మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 78మందికి శుక్లం ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారిని ఆసుపత్రి వాహనంలోనే శంకర కంటి హాస్పటల్‌కు తరలించారు. ఆపరేషన్ అనంతరం మళ్లీ వారిని అదే వాహనంలో టంగుటూరుకు తీసుకొస్తారని తెలిపారు. కార్యక్రమంలో రావూరి తిరుమలరావు, శంకర కంటి హాస్పిటల్ వైద్యులు రావూరి చంద్రశేఖర్, మురళీ కృష్ణారెడ్డి, కావ్య, సిబ్బంది రాజ్ కుమార్, రావూరి రమేష్ బాబు, గోపి సాయికృష్ణ, బైసాని సుబ్బారావు, సురేంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

**ప్రజాశక్తి - టంగుటూరు**

2022-23వ ఆర్థిక సంవత్సరంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఉపాధి హామీ పథకం కింద జరిగిన వివిధ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఏపీఓ ఎం సుభాషిణి తెలిపారు. గత ఏడాది రూ.5.50కోట్లుతో పనులు చేసినట్లు తెలిపారు.

ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

# తెలుగుదేశంతోనే బీసీల సాధికారత

## జయహో బీసీ సదస్సులో వక్తలు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే బిసిల సాధికారత సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బిసిల రిజర్వేషన్లు పెంచిన ఘనత టిడిపి దక్కుతుందన్నారు. స్థానిక బృందావన్ కళ్యాణ మండపంలో ఒంగోలు పార్లమెంట్ స్థాయి జయహో బిసి సదస్సు సోమవారం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, నివాళులర్పించి జయహో బిసి సభ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బిసిలు రాజకీయంగా చట్టసభల్లోకి ప్రవేశించారన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే బిసిలకు న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల అభివద్ధికి టిడిపి ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమం లో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, ప్రకాశం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, ఒంగోలు నియోజక పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి రమాదేవి, దర్శి జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ ప్రసంగించారు.

# ప్రకాశం బాలోత్సవ అభినందన సభ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 9, 10 తేదీలలో ప్రకాశం బాలోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించ డానికి సహకరించిన వారికి అభినందన లను జిల్లా కమిటీ తెలియజేసింది. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ప్రకాశం బాలోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తల అభినందన సభ బాలోత్సవ కోశాధికారి ఎస్.రవి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరావతి బాలోత్సవ కార్యదర్శి యు వి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని 27 ప్రాంతాలలో 27 బాలోత్సవాలు జరిగాయని, వీటన్నింటిలో ప్రకాశం బాలోత్సవం ప్రణాళిక బద్ధంగా, తక్కువ రోజుల్లో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా బాలోత్సవ ప్రధాన కార్యదర్శి కె..సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎస్‌రవి మాట్లాడారు. ప్రారంభ సభలో పాల్గొన్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పలువురు ప్రముఖులకు ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో కల్చరల్ కమిటీ కన్వీనర్ షేక్ అబ్దుల్ హై, ఫుడ్ కమిటీ కన్వీనర్ జి హరిబాబు, అకాడమిక్ కమిటీ ఆర్ సురేష్, సోషల్ మీడియా కమిటీ యు.భాస్కర్, రిజిస్ట్రేషన్ కమిటీ వినోద్, వాలంటీర్స్ కమిటీ కెఎఫ్ బాబు, బహుమతులు ప్రజెంటేషన్ కమిటీ బి. తిరుపతయ్య పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

# కొత్త క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

జూలై ఒకటి నుంచి అమల్లోకి వస్తున్న కొత్త క్రిమినల్ చట్టాలను రద్దుచేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎపి లారీ, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు, ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అయ్యపరెడ్డి, ఆటో యూనియన్ ఒంగోలు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని తెలిపారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం శనివారం నోటిఫై చేసిందని పేర్కొన్నారు. ఈ నోటిఫికేషన్లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం ఆఫీసు బేరర్లు, వర్కింగ్ కమిటి సమావేశాలు ఫిబ్రవరి 27,28 తేదిలలో తిరువనంతపురంలో జరగనున్నాయని, కార్యచరణ కార్యక్రమంతో సహా ఈ అంశాలపై చర్చిస్తామని తెలిపారు. రోడ్డు రవాణా కార్మికులు, భాగస్వామ్యదారులందరూ నోటిఫికేషన్ రద్దుచేయడానికి కార్యచరణ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని ఎఐఆర్టిడబ్ల్యుఎఫ్ పక్షాన పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న జి.శ్రీనివాసులు

# గిట్టుబాటు ధర కల్పించే వరకు ఉద్యమం

## - సంతనూతలపాడులో ట్రాక్టర్లతో ర్యాలీ - ఒంగోలులో బైక్ ర్యాలీ

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సంతనూతలపాడులో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల రైతాంగం వ్యవసాయ రంగం నుంచి దూర మవుతోందని విమర్శించారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్కే మాబు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, పల్లాపల్లి ఆంజనేయులు, ఉబ్బా ఆదిలక్ష్మి, షేక్ మస్తాన్, రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, కే హనుమంతరావు, ఎన్‌వి నరసింహం, కనపర్తి సుబ్బారావు, బి శ్రీనివాసరావు, కే చిన్నపరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒంగోలులో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

### నగరంలో బైక్ ర్యాలీ

**ఒంగోలు సబర్బన్ :** రైతులు పండిన పంటకు మద్దతు ధర కల్పించాలని ఢిల్లీలో జరుగుతున్న రైతు పోరాటానికి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు సోమవారం ఒంగోలు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్టీసి డిపో వరకు ఈ ర్యాలీ జరిగింది. అనంతరం ఆర్టీసి డిపో వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన సభ జరిగింది. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, హనుమారెడ్డి, ఏఐటియుసి మాజీ జిల్లా కార్యదర్శి పివిఆర్ చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఏఐఎఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి, రైతు నాయకుడు రాజగోపాల్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్, ఓపిడిఆర్ జిల్లా నాయకులు చావలి సుధాకర్, భారతీయ కసాన్ సంఘ నాయకుడు మనోహర్ లోహియా, ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యపరెడ్డి, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్, నగర నాయకులు జి రమేష్, తంబి శ్రీనివాసులు, షేక్ హుస్సేన్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

**మార్కాపురం:** ఢిల్లీలో కొనసాగుతున్న రైతు పోరాటానికి మద్దతుగా మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో డి సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, అందె నాసరయ్య, షేక్ ఖాశిం మాట్లాడారు. అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు అర్జీ అందజేశారు. కార్యక్రమంలో పి వెంకటకొండయ్య, కె కోటేశ్వరరావు, షేక్ ఖాశింసాహెబ్, పి రూబెన్, ఎం రామకృష్ణారెడ్డి, జి రాజశేఖరరెడ్డి, జి ధనరాజ్, వై వెంకటరెడ్డి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**కనిగిరి:** కనిగిరిలో వామపక్ష, రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంకచి కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధులలో జరిగిన బైక్ ర్యాలీని ఏఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ యాసిన్, పిసి కేశవరావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే బషీర, యు పిచ్చయ్య, ఏడుకొండలు, నరేంద్ర, సిహెచ్ ప్రసాద్, ఏఐటియుసి నాయకులు జిపి రామారావు, బాలిరెడ్డి, ఖాసీంవలి, పుట్టా సుబ్బారావు, పవన్ కళ్యాణ్, రాము, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో నిరసన తెలుపుతున్న నాయకులు

అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

# డ్రైనేజీ పై అక్రమ నిర్మాణాలు ఆపాలి

## సిపిఎం డిమాండ్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ ఎదురు డ్రైనేజీపై నిర్మిస్తున్న 20 షాపుల నిర్మాణాలు వెంటనే ఆపాలని సిపిఎం ప్రతినిధి బృందం సోమవారం ఒంగోలు నగరపాలక సంస్థ మేనేజర్ పి శ్రీహరికి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ డ్రైనేజీపై అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు ఉన్నారని విమర్శించారు. మున్సిపల్ పాలకవర్గ అధినేత మద్దతుతో షాపులు నిర్మించుకుంటున్నామని నిర్మించుకునే వారు చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒకవేళ పెద్దలే చెప్తే ఎంత చేతులు మారిందో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినిధి బృందంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి హుస్సేన్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

## కలెక్టర్ రంజిత్‌బాషా

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా తెలిపారు. కలెక్టరేట్లోని స్పందన హాల్లో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ కె . శివకష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు పురస్కరించుకొని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ మూడు పోటీలలో విజేతలకు బహుమతి, సర్టిఫికేట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు.

### అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్ పాల్గొన్నారు.